गीता परिवार
॥ विद्या धर्मेण शोभते ॥

# ॥ శ్రీమద్భగవద్గీతా శుద్ధ ఉచ్చారణ మార్గదర్శి- స్థాయి 4॥

## మాహేశ్వర సూత్రములు

1. అఇఉణ్ ।
2. ఋఌక్ ।
3. ఏఓఙ్ ।
4. ఐఔచ్ ।
5. హయవరట్ ।
6. లణ్ ।
7. ఞమఙణనమ్ ।
8. ఝభఞ్ ।
9. ఘఢధష్ ।
10. జబగడదశ్ ।
11. ఖఫఛఠథచటతవ్ ।
12. కపయ్ ।
13. శషసర్ ।
14. హల్ ।

**'ప్రత్యాహారము'** - శబ్దముల నిర్వచనము లేక నియమములలో ఎప్పుడైనా ఏదైనా విశేష వర్ణ సమూహముల ప్రయోగము అవసరమైనచో, అప్పుడు ఆవర్ణములను మాహేశ్వర సూత్రములతో ప్రత్యాహారముగా చేసి సంక్షిప్తముగా తీసుకొనడమవుతుంది. ప్రత్యాహారము అనగా సంక్షిప్త వివరణ. మొదటి వర్ణము మరియు చివరి వర్ణముల కలయికతో ప్రత్యాహారము ఏర్పడుతుంది.

**ఉదా. =** 'అచ్' ప్రత్యాహారము - ప్రథమ మాహేశ్వర సూత్రము 'అఇఉణ్' లోని మొదటి వర్ణము 'అ' ను, నాల్గవ సూత్రము 'ఐఔచ్' లోని చివరి వర్ణము 'చ్' తో కలిపినచో 'అచ్' అను ప్రత్యాహారము ఏర్పడును. అందువలన 'అచ్' ప్రత్యాహారములో 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ' అను వర్ణములు ఉన్నవని గ్రహించవలెను.

## సన్ధి – నియమములు

రెండు వర్ణములు ఏకకాలంలో వచ్చి కలిసినట్లయితే సన్ధి జరుగుతుంది. ఒకవేళ ఏకకాలంలో వచ్చిన వర్ణములు , స్వరములు అయినచో ఆ సన్ధిని స్వర సన్ధి అని, వ్యంజనములు అయితే వ్యంజన సన్ధి, అనుస్వారము యొక్క స్థానములో పరివర్తనము వచ్చినట్లయితే అనుస్వార సన్ధి మరియు విసర్గ యొక్క స్థానములో పరివర్తనము వచ్చినట్లయితే విసర్గ సన్ధి అని చెప్పబడుతుంది. సన్ధి జరిగినప్పుడు ఏకకాలములో వచ్చిన వర్ణములలో, ఒక వర్ణములోగాని లేక చాలాసార్లు ఉభయ వర్ణములలోగాని మార్పు వస్తుంది. ఆ మార్పు ఏమిటో , ఎలా జరుగుతుందో మనము ఈ క్రింది నియమముల ద్వారా తెలుసుకుందాము.

## వ్యంజన లేక హల్ సన్ధి–

ఒక వ్యంజనము మరొక వ్యంజనముతో కలిసినప్పుడు ఏ మార్పు చెందుతుందో దానిని వ్యంజన సన్ధి అంటారు. వ్యంజన సన్ధిని సంస్కృతములో హల్ సన్ధి అని కూడా అంటారు. ఈ సన్ధి అనేక రకములు –

### 1. శ్చుత్వ సన్ధి–

- **స్తోః శ్చునా శ్చుః** - సకార, 'త' వర్గములకు, శకార, 'చ' వర్గములు పరమగునపుడు సకార మరియు 'త' వర్గముల స్థానములలో వరుసగా శకారము మరియు 'చ' వర్గము ఆదేశముగా వచ్చును. పైవిధముగా కలసినప్పుడు, సకార, 'త' వర్గము మరియు శకార, 'చ' వర్గముల యొక్క వర్ణముల క్రమము ముందు వెనుక అయితే అవ్వచ్చు, కాని మార్పు అనేది కేవలము సకార మరియు 'త' వర్గముల స్థానము మీదనే ఉండును.

  ఉదా:- మనస్+చఞ్చలమ్ = మనశ్చఞ్చలమ్ (6.26),
  యున్+జీత=యుఞ్జీత (6/10), యద్+ జ్ఞాత్వా=యజ్జ్ఞాత్వా(4/16)

| సన్ధి అయ్యే రెండు వ్యంజనములు | | 'స్' మరియు 'త' వర్గముల - పరివర్తితరూపము |
|---|---|---|
| స్ | శ్ చ ఛ జ్ ఝ ఞ్ | శ్ |
| త్ | | చ్ |
| థ్ | | ఛ్ |
| ద్ | | జ్ |
| ధ్ | | ఝ్ |
| న్ | | ఞ్ |

(గమనిక:- క్ష = క్ + ష , త్ర = త్ + ర మరియు జ్ఞ = జ్ + ఞ అవుతాయి , అందువలన వీటికి వరుసగా క్, త్, మరియు జ్ లకు సంబంధించిన నియమములే వర్తిస్తాయి)

### 2. ష్టుత్వ సన్ధి–

- **ష్టునా ష్టుః –** సకారము లేక 'త' వర్గమునకు, షకారము లేక 'ట' వర్గము సంయోగము అయినప్పుడు, సకార మరియు 'త' వర్గముల స్థానములో వరుసగా షకారము మరియు 'ట' వర్గము ఆదేశముగా వచ్చును. పైవిధముగా కలసినప్పుడు సకార, 'త' వర్గము మరియు షకార 'ట' వర్గము ల యొక్క వర్ణముల క్రమము ముందు వెనుక అయితే అవ్వచ్చు, కాని మార్పు అనేది కేవలము సకార మరియు 'త' వర్గముల స్థానము మీదనే ఉండును.

  ఉదా:- దృష్+తః = దృష్టః (2.16), సృష్+త్వా = సృష్ట్వా(3.10) , ప్రనష్+తః = ప్రనష్టః (18/72 )

| సన్ధి అయ్యే రెండు వ్యంజనములు | | 'స్' మరియు 'త' వర్గముల - పరివర్తితరూపము |
|---|---|---|
| స్ | ష్,ట్,ఠ్,డ్,ఢ్,ణ్ | ష్ |
| త్ | | ట్ |
| థ్ | | ఠ్ |
| ద్ | | డ్ |
| ధ్ | | ఢ్ |
| న్ | | ణ్ |

## 3. చర్త్వ సన్ధి–

- **ఖరి చ** - వర్గములలోని మొదటి నాలుగు వర్ణములు మరియు శ,ష,స,హ(ఝల్) లకు కఠోరవ్యంజనములు (ఖర్ - వర్గములోని మొదటి రెండవ వర్ణములు మరియు శ,ష,స) పరమయినచో, అవి క,చ,ట,త,ప,శ,ష,స (చర్) గా పరివర్తనము చెందుతాయి. [అనగా ఆ వర్గ స్థానములో ఆ వర్గము యొక్క మొదటి వర్ణము ఆదేశముగా వచ్చును (వర్గీయ వ్యంజనము అయినట్లయితే)]
  ఉదా:- హృద్+స్థమ్ = హృత్స్థమ్ (4/42 ), తద్+కురుష్వ = తత్కురుష్వ (9/27 ), ఛిద్+త్వా = ఛిత్త్వా(4/42)

  **వాఽవసానే** - అవసానములో (అనగా పదము చివర) వర్గములలోని మొదటి, రెండవ, మూడవ, నాలుగవ వర్ణములు మరియు శ,ష,స,హ (ఝల్) లు వికల్పరూపములో క, చ, ట, త, ప, శ, ష, స (చర్) గా పరివర్తనము చెందుతాయి
  ఉదా:- సుహృద్ = సుహృత్ (9/18 ), వాగ్ = వాక్, ఉపనిషద్ = ఉపనిషత్, భగవద్ = భగవత్

## 4. జశ్త్వ సన్ధి–

- **ఝలాం జశ్ ఝశి** - ఐదు వర్గములలోని, మొదటి, రెండవ, మూడవ, నాలుగవ వర్ణములు, ఏ మృదు వ్యంజనమునకు గాని లేక స్వరమునకు గాని పూర్వము వచ్చినచో ఆ వర్ణము అదే వర్గములోని మూడవ వర్ణముగా ( గ్,జ్,డ్,ద్,బ్) పరివర్తనము చెందుతుంది.

ఉదా:- లభ్+ధ్వా = లబ్+ధ్వా = లబ్ధ్వా ( 4/39) , యుధ్+ధ= యుద్+ధ యుద్ధ (2/37 ), భగవత్ + గీతా = భగవద్+గీతా = భగవద్గీతా , తత్+ధామ = తద్+ధామ = తద్ధామ (8/21)

## 5. ధత్వ సన్ధి–

- **ఝషస్తథోర్ధోఽధః** - వర్గములలోని నాల్గవ వర్ణము తరువాత త్, లేక థ్ గాని వస్తే అవి ధకారముగా పరివర్తనము చెందుతాయి.(ఈ సన్ధి తరువాత జస్త్వసన్ధి వలన పూర్వవర్ణము ఆ వర్గము యొక్క మూడవ వర్ణముగా పరివర్తనము చెందుతుంది.)

| పూర్వ వర్ణము | ఉత్తర వర్ణము | పరివర్తిత రూపము |
|---|---|---|
| ఘ్ | త్, థ్ | గ్ధ |
| ఝ్ | | జ్ధ |
| ఢ్ | | డ్ధ |
| ధ్ | | ద్ధ |
| భ్ | | బ్ధ |

ఉదా:- బోధ్ + తవ్యమ్ = బోధ్ + ధవ్యమ్ (ధత్వ) బోధ్+ ధవ్యమ్ = బోద్+ధవ్యమ్(జశ్త్వ) = బోద్ధవ్యమ్ (4/17), రుధ్+త్వా = రుధ్+ధ్వా (ధత్వ) , రుధ్+ధ్వా = రుద్+ధ్వా(జశ్త్వ)=రుద్ధ్వా (4/29).

## 6. షత్వ సన్ధి-

- **వ్రశ్చభ్రస్జసృజమృజయజరాజభ్రాజచ్ఛశాం షః** - వ్రశ్చ మొదలైన సప్త ధాతువుల , ఛకారాన్త మరియు శకారాన్త ధాతువుల అంతిమ వర్ణము, పదము చివర ఉన్నచో లేక 'ఝల్' తరువాత ఉన్నచో, దాని స్థానములో 'ష కారము' అదేశముగా వచ్చును.

ఉదా:- 'దృశ్' ధాతువు నుంచి ఈ సూత్రము ద్వారానే 'దృష్' మరియు 'దృష్టి' అనే పదములు ఏర్పడతాయి.

- **ఆదేశప్రత్యయయోః –** ఒకవేళ పూర్వఆదేశ కారణముగా 'స' అయి ఉంటే లేక ప్రత్యయములో 'స' ఉండి మరియు దాని పూర్వము 'ఇణ్' (ఇ,ఉ) లేక 'కవర్గ' వర్ణములున్నచో 'సకార' ము 'షకారము' గా మారును.
  ఉదా:- భోక్ +స్యసే = భోక్ +ష్యసే = భోక్ష్యసే (2.37) హని+స్యే = హని+ష్యే = హనిష్యే (16.14)

## 7. కత్వ సన్ధి-

- **షఢోః కః సి –** స' పరమయినచో , 'ష' మరియు 'ఢ' లు, 'క' గా పరివర్తనము చెందుతాయి.
  ఉదా : వినంష్+స్యసి= వినం క్ + స్యసి = కత్వసన్ధి= వినం క్ +స్యసి = వినం క్ + ష్యసి = షత్వసన్ధి - ఆదేశప్రత్యయయోః, వినం క్ = వినఙ్ క్ (పరసవర్ణసన్ధి) వినఙ్ క్ + ష్యసి = వినఙ్క్ష్యసి(18/58)

## 8. కుత్వ సన్ధి-

- **చోః కుః –** పదము చివర 'చ' వర్గములోని ఏదైనా వర్ణము ఉండి , దాని తరువాత అంతస్థ వర్ణములు లేక అనునాసిక వర్ణములు గాక మరి ఏ ఇతర వర్ణమున్నను గాని లేక ఏవర్ణము లేకపోయినా గాని అది క్రమముగా 'క' వర్గములోనికి పరివర్తనము చెందుతుంది.

| పూర్వ వర్ణము | ఉత్తర వర్ణము | పరివర్తిత రూపము |
|---|---|---|
| చ్ | ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ వర్ణములు, శ,ష,స,హ, (పదము చివర) | క్ |
| ఛ్ | | ఖ్ |
| జ్ | | గ్ |
| ఝ | | ఘ్ |

ఉదా:- ముచ్ + తః = ముక్తః(5/28)

## 9. తుగాగమ సన్ధి–

- **ఛే చ –** హ్రస్వ స్వరము తరువాత 'ఛ' గాని ఉంటే , ఛకార పూర్వము 'త్' వస్తుంది మరియు అది(త్), శ్చుత్వసన్ధి వలన చకారముగా మారుతుంది.
  ఉదా:- కృష్ణ+ఛేత్తుమ్ = కృష్ణ+త్+ ఛేత్తుమ్ = కృష్ణ+చ్+ ఛేత్తుమ్= కృష్ణచ్ఛేత్తుమ్ (6.39)
- **పదాన్తాద్వా –** పదాన్తమున ఉన్న దీర్ఘస్వరము తరువాత 'ఛ' ఉన్నా గూడా 'త్' వికల్పముగా వచ్చును.

ఉదా:- గాయత్రీ +ఛన్దసామ్ = గాయత్రీచ్ఛన్దసామ్ లేక గాయత్రీ +ఛన్దసామ్(10/35)

## 10. ఙముడాగమ సన్ధి-

- **ఙమో హ్రస్వాదచి ఙముణ్నిత్యమ్ -** ఏ హ్రస్వము తరవాతైనా ఙ్,ణ్,లేక న్ ఉండి మరియు వాటి తరువాత ఏస్వరమున్నను, వరుస క్రమములో ఙ్,ణ్, మరియు న్ లు ద్విత్తము చేయబడును.

ఉదా:- కుర్వన్ +అపి= కుర్వన్నపి, (5/7), సన్ +అవ్యయాత్మా = సన్నవ్యయాత్మా(4/6), ప్రహసన్+ఇవ= ప్రహసన్నివ(2/10).

## 11. రుత్వ సన్ధి-

- **నశ్ఛవ్యప్రశాన్ -** పదముచివర ఉన్న 'నకారము' తరువాత చ్,ఛ్,ట్,ఠ్,త్ లేక థ్ వర్ణములు వచ్చినచో మరియు వాటి తరువాత ఏస్వరమయిన లేక హ్,య్,వ్,ర్,ల్, ఙ్,ఞ్,ణ్,న్ మ్ లు ఉన్నచో నకారము స్,శ్,ష్ గా మారుతుంది మరియు దాని పూర్వ వర్ణము మీద అనుస్వారము ఇవ్వబడుతుంది (నకారము +త్,థ = సకారము, నకారము +చ్,ఛ్ = శకారము, నకారము +ట్,ఠ్ = షకారము)

ఉదా:- విద్వాన్+తథా = విద్వాంస్+తథా = విద్వాంస్తథా(3/25), గతాసూన్+చ = గతాసూంశ్చ(2/11), ప్రజ్ఞావాదాన్+చ = ప్రజ్ఞావాదాంశ్చ (2/11)

## 12. అనుస్వార సన్ధి-

- **మోఽనుస్వారః -** పదము చివరలో ఉన్న మకారము అనుస్వారముగా మారుతుంది, ఒకవేళ దాని తరువాత హల్లుగాని ఉంటే.
  ఉదా:- హర్షమ్ +కురువృద్ధః = హర్షం కురువృద్ధః (1/12), శఙ్ఖమ్ +దధ్మౌ = శఙ్ఖం దధ్మౌ(1/12)

- **నశ్చాపదాన్తస్య ఝలి –** పదము మధ్య లోని 'న' కారము మరియు 'మ' కారము ల తరువాత వర్గములోని ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ వర్ణములు మరియు శ, ష, స, హ(ఝల్) వర్ణములు వచ్చినట్లయితే, 'న' మరియు 'మ' లు అనుస్వారముగా పరివర్తనము చెందుతాయి.
  ఉదా:- వాసాన్+సి = వాసాంసి (2/22)

## 13. అనునాసిక సన్ధి

- **యరోఽనునాసికేఽనునాసికో వా –** ఐదు వర్గాలలోని మొదటి నాలుగు హల్లులలో ఏ హల్లైనా పదము చివర ఉండి తరువాత ఏఅనునాసిక హల్లు వచ్చినా , ఆ హల్లు ఆ వర్గము యొక్క అనునాసికగా పరివర్తనము చెందుతుంది.
  ఉదా:- వాక్+మనోభిర్యత్ = వాఙ్మనోభిర్యత్ (18/15), షట్ +మాసాః = షణ్మాసాః (8/24), జగత్ +నివాస = జగన్నివాస(11/37),

| పూర్వ వర్ణము యొక్క వర్గము | ఉత్తర వర్ణము | మొదటి వర్ణస్థాన పరివర్తిత రూపము |
|---|---|---|
| క వర్గము | ఙ్,ఞ్,ణ్,న్,మ్ | ఙ్ |
| చ వర్గము | | ఞ్ |
| ట వర్గము | | ణ్ |
| త వర్గము | | న్ |
| ప వర్గము | | మ్ |

## 14. పరసవర్ణ సన్ధి -

- **అనుస్వారస్య యయి పరసవర్ణః –** అనుస్వారము తరువాత ఐదు వర్గములలోని ఏ హల్లు వచ్చిననుకూడా, అనుస్వారము, ఆ అనుస్వారము తరువాత వచ్చిన హల్లు వర్గము యొక్క అనునాసికగా పరివర్తనము చెందును.
  ఉదా:- సం+మూఢః = సమ్మూఢః (5/20), యుం+జన్ = యుఞ్జన్ (6/28)
- **వా పదాన్తస్య –** పైన నిర్దేశించిన నియమము పదముచివర అనుస్వారము గాని ఉంటే వైకల్పికముగానే తీసుకొనవలెను. అంటే పదముచివర ఉన్న అనుస్వారము అనునాసికగా పరివర్తనము చెందుట అనునది వైకల్పికము మాత్రమే.
  ఉదా:- మాం+పశ్యతి = మాం పశ్యతి/ మామ్పశ్యతి (3/30),
- **తోర్లి –** తవర్గము నకు లకారము పరమైనప్పుడు పరసవర్ణము ఆదేశముగా వచ్చును.
  ఉదా:- శ్రుతిమత్+లోకే = :- శ్రుతిమల్లోకే (13/13), శ్రద్ధావాన్+లభతే = :- శ్రద్ధావాఁల్లభతే (4/39)

## 15. పూర్వసవర్ణ సన్ధి -

- **ఝయో హోఽన్యతరస్యామ్** - ఐదు వర్గాలలోని మొదటి నాలుగు హల్లుల తరువాత హకారముగాని వచ్చినట్లయితే , ఆ హకారము పూర్వము ఉన్నహల్లు యొక్క వర్గములోని నాలుగవ హల్లుగా పరివర్తనము చెందుతుంది. ఈ నియమము వైకల్పికము మాత్రమే.

| ప్రథమ వర్ణము | ద్వితీయ వర్ణము | ద్వితీయ వర్ణస్థానములో పరివర్తిత రూపము |
|---|---|---|
| క వర్గము | | ఘ్ |
| చ వర్గము | | ఝ్ |
| ట వర్గము | హ్ | ఢ్ |
| త వర్గము | | ధ్ |
| ప వర్గము | | భ్ |

ఉదా:- ఏతద్+హి = :- ఏతద్ధి (6/42),

- **శశ్ఛోటి** - ఐదు వర్గాలలోని మొదటి నాలుగు హల్లులలో ఏ హల్లు తరువాతనైనా శకారము వచ్చినచో , మరియు దాని తరువాత ఏ స్వరమయినా లేక హ్,య్,వ్,ర్ లు వచ్చినచో, శకారము ఛకారముగా పరివర్తనము చెందును. ఈ నియమము వైకల్పికము మాత్రమే.

ఉదా:- ఏతచ్+శ్రుత్వా = ఏతచ్ఛ్రుత్వా (11/35), తస్మాత్+శాస్త్రమ్ = తస్మాచ్ఛాస్త్రమ్ (16/24)

### ॥ ద్విత్వ (ఆఘాత) నియమము ॥

ద్విత్వాది నియమముల పాలన, భగవద్గీతను దృష్టిలో పెట్టుకొని ఉచ్చారణ శుద్ధతను పెంపొందించుట మరియు సరళము చేయు దృష్టితో , ఎంత అవసరమో అంతే పాటించి, ఈ దిగువ నియమములను స్వీకరించుట అయినది.

### మూల ద్విత్వ నియమము – అనచి చ, స్వరాత్ సంయోగాదిర్ద్విరుచ్యతే సర్వత్ర।

స్వరము తరువాత సంయుక్త వర్ణము వచ్చినట్లయితే , సంయుక్త వర్ణములోని ప్రథమ వర్ణమును, పాణినీయ వ్యాకరణ ' అనచి చ ' సూత్రము మరియు 'పాణినీయశిక్షా స్వరాత్ సంయోగాదిర్ద్విరుచ్యతే సర్వత్ర' అనే నియమముల ప్రకారము ద్విత్వము చేయుట జరుగును. ఈ ఉద్ధార నియమము ,కొన్ని మినహాయింపులు తప్పితే, అన్ని స్థానములలోను వర్తించును.

**పాణినీయశిక్షా - ఈ నియమమునకు ఈ దిగువ చూపించినట్లుగా కొన్ని మినహాయింపులు గలవు.**

**1. పరం తు రేఫహకారాభ్యామ్ ।**

సంయుక్త వర్ణములో ప్రథమవర్ణము రేఫ లేక హకారము అయినచో ద్విత్వము అవ్వదు.
ఉదా:- పర్యుపాసతే, గుహ్యతమమ్ **(పాణినీయశిక్షా)**

**2. (న) సవర్ణే ।**

సంయుక్త వర్ణములో రెండువర్ణములు సమానమయినపుడు, అక్కడ స్వాభావికముగానే ద్విత్వము వస్తుంది. అందువలన అక్కడ ద్విత్వము చేయవలసిన అవసరము లేదు. **(ప్రాతిశాఖ్య)**

ఉదా:- ఉత్పన్న, మయ్యావేశ్య

**3. సంయుక్త వర్ణములో మూడు హల్లుల సంయోగము ఉన్నట్లయితే** **(పాణినీయశిక్షా)**

ఉదా:- కృత్స్నమ్, భక్త్యా

**4. ప్రథమైర్ద్వితీయాస్తృతీయైశ్చతుర్థాః ।**

సంయుక్త వర్ణములో ఐదు వర్గాలలోని అన్ని వర్ణముల (స్పర్శ వర్ణములు) ను ద్విత్వము చేయునపుడు ద్వితీయ వర్ణమునకు పూర్వమున ఉన్న ప్రథమ వర్ణమును, చతుర్థ వర్ణమునకు పూర్వమున ఉన్న తృతీయ వర్ణమును ఉపయోగించుట జరుగును. **(పాణినీయశిక్షా)**

ఉదా:- జిఘ్రన్ = జిగ్(గ్)ఘ్రన్

**శబ్దావలి (పదజాలము)**

- **ఆదేశము** - ఒక అక్షరమును తొలగించి వేరొక అక్షరము శత్రువు వలె వచ్చుటను ఆదేశమందురు.

  ఉదా:- 'యది +అపి = యద్యపి. ఇక్కడ 'ఇ' స్థానములో 'య' ఆదేశముగా వచ్చినది. (శత్రువదాదేశః)

- **ఆగమము** - రెండు పదముల మధ్య మరొక అక్షరము మిత్రుని వలె అధికముగా వచ్చి చేరుటను 'ఆగమము' అందురు.

  ఉదా:- కృష్ణ+ఛేత్తుమ్ = కృష్ణచ్ఛేత్తుమ్ . ఇక్కడ కృష్ణ లోని ' ణ' మరియు ఛేత్తుమ్ లోని ' ఛ' కి మధ్య ' చ' యొక్క ఆగమము అయ్యింది . (మిత్రవదాగమః)

- **లోపము** - రెండు వర్ణముల సన్ధి సమయములో ఒక వర్ణము లోపంచు ప్రక్రియను 'లోపము' అందురు.
- **ప్రకృతిభావ** - రెండు వర్ణముల సన్ధి సమయములో ఆదేశముగాని, ఆగమముగాని లేక లోప స్థితి గాని లేకుండా , పదముల స్థితి పూర్వానుసారముగానే (యథాతథముగా) ఉన్నచో దానిని ప్రకృతిభావము అందురు.
- **ప్రత్యయము** - ఏ వర్ణము లేక వర్ణసముదాయమునకు స్వతంత్ర అస్తిత్వము ఉండదో మరియు పదము తరువాత వాటి చేరిక వలన పదము యొక్క అర్థము మారుతుందో వాటిని ప్రత్యయములు అందురు. ప్రత్యయములు ఐదు రకములు – సుప్, తిఙ్, కృత్, తద్ధిత, స్త్రీ ప్రత్యయములు.
- **ఉపసర్గ** - ఏపదములు ధాతువులకు పూర్వము చేరి వాటి అర్థములో మార్పు తెస్తాయో లేక ఆ పదములను ధృవీకరిస్తాయో , అటువంటి పదములను ఉపసర్గలు అందురు.

  ఉదా:- 'హార్' అనగా పరాజయము. ఈ పదమునకు ముందు అనేక ఉపసర్గలు కలిపినచో అనేక అర్థములు గల పదములు ఏర్పడును.

1. ప్ర+ హార్ = ప్రహార్, 2. సమ్+ హార్ = సంహార్(వినాశ్) 3. వి+ హార్ = విహార్ (విహారము)

సంస్కృతములో మొత్తము 22 ఉపసర్గలు ఉన్నాయి - ప్ర, పరా, అప, సమ్, అను, అవ, నిస్, నిర్, దుస్, దుర్, వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప.

- **కఠోర – మృదు వ్యంజనములు మరియు అనునాసికములు**

| కఠోర వ్యంజనములు | | మృదు వ్యంజనములు | | అనునాసికములు |
|---|---|---|---|---|
| క్ | ఖ్ | గ్ | ఘ్ | ఙ్ |
| చ్ | ఛ్ | జ్ | ఝ్ | ఞ్ |
| ట్ | ఠ్ | డ్ | ఢ్ | ణ్ |
| త్ | థ్ | ద్ | ధ్ | న్ |
| ప్ | ఫ్ | బ్ | భ్ | మ్ |
| శ్,ష్,స్ | | య్,ర్,ల్,వ్,హ్ | | య్ఁ, ల్ఁ, వ్ఁ |

సంస్కృతములో కారకము మరియు క్రియల పరిచయముతో సామాన్య వాక్యముల రచన చేయవచ్చును. సంస్కృతములో వాక్య రచన నిమిత్తం మొట్టమొదట క్రియ (ఏదైనా కార్యము) ను చూస్తారు. ఇది ధాతురూప మాధ్యమములో వ్యక్తము చేయబడుతుంది. ధాతురూపము యొక్క ప్రయోగము క్రియను చేయు వ్యక్తుల సంఖ్య మీద మరియు పురుషానుసారము ఉంటుంది.

## సంస్కృతములో 6 కారకములు ఉంటాయి.

1. కర్త (క్రియను చేయు వ్యక్తి/క్రియకు ఆశ్రయమైన వానిని) . క్రియను చేయు వ్యక్తి ఎవరు ? అనే ప్రశ్నకు సమాధానము.
2. కర్మ (క్రియా ఫలమునకు ఆశ్రయమైన వానిని కర్మ అందురు). ఎవరిని లేక దేనిని లేక వేనిని అనే ప్రశ్నకు సమాధానము)
3. కరణ (దేనితో చేయబడుచున్నదో)
4. సమ్ప్రదాన (ఎవరికైతే ఇవ్వబడుతోందో)
5. అపాదాన (విడివడుతున్న క్రియలలో స్థిరముగా నున్న క్రియ)
6. అధికరణము (క్రియ జరుగుచున్న స్థానము)

ప్రతి పదమునకు దాని కారకానుసారముగా విభక్తి ఇవ్వబడుతుంది. వాక్యరచన నిమిత్తము కొన్ని ఆధారభూత నియమములు ఈ క్రింద ఇవ్వడము జరుగు చున్నది.

సంస్కృతములో లింగముల ఆధారముగా పదముల విభాజన ఉంటుంది. పదముల రూపము వాటి లింగము మరియు అంతిమ వర్ణము ఆధారముగా పరివర్తనము చెందుతుంది. రామ,శ్యామ,అనురాగ మొదలైన పదముల రూపము ఒక సమానముగా ఉండును. అలాగే మతి, గతి, రతి ల రూపము ఒక సమానముగా మరియు జగత్, మనస్ మొదలైన పదముల రూపము ఒక సమానముగా ఉండును. పుంల్లింగ ' రామ' శబ్దము మరియు కొన్ని సామాన్య ధాతువులకు సంబంధించిన ఉదాహరణలను ఇప్పుడు చూద్దాము.

### అకారాన్త పుంల్లింగ రామ శబ్దము

| విభక్తి | కారకము | ఏకవచనము | ద్వివచనము | బహువచనము |
|---|---|---|---|---|
| ప్రథమా | కర్త | రామః | రామౌ | రామాః |
| ద్వితీయా | కర్మ | రామమ్ | రామౌ | రామాన్ |
| తృతీయా | కరణ | రామేణ | రామాభ్యామ్ | రామైః |
| చతుర్థీ | సమ్ప్రదాన | రామాయ | రామాభ్యామ్ | రామేభ్యః |
| పంచమీ | అపాదాన | రామాత్ | రామాభ్యామ్ | రామేభ్యః |
| షష్ఠీ | సమ్బన్ధ | రామస్య | రామయోః | రామాణామ్ |
| సప్తమీ | అధికరణ | రామే | రామయోః | రామేషు |
| సంబోధన | సంబోధన | హే రామ ! | హే రామౌ ! | హే రామాః ! |

కొన్ని ప్రసిద్ధమైన ధాతువులు :

1. గచ్ఛతి – వెళుతున్నాడు/వెళుతోంది
2. క్రీడతి – ఆడుతున్నాడు/ఆడుతోంది
3. ఖాదతి – తింటున్నాడు/తింటోంది
4. పఠతి – చదువుచున్నాడు /చదువుతోంది
5. వదతి - చెబుతున్నాడు/చెబుతోంది
6. చలతి -నడుస్తున్నాడు/నడుస్తోంది

అన్ని ధాతువుల సంకేత రూపముగా **'పఠ' ధాతువు యొక్క 'లట్' లకార** (వర్తమాన కాల క్రియ) రూపము ఈ దిగువన ఇవ్వబడినది.

| పురుష | ఏకవచనము | ద్వివచనము | బహువచనము |
|---|---|---|---|
| ప్రథమ పురుష | పఠతి | పఠతః | పఠన్తి |
| మధ్యమ పురుష | పఠసి | పఠథః | పఠథ |
| ఉత్తమ పురుష | పఠామి | పఠావః | పఠామః |

సంస్కృతములో క్రియాపద రూపము మూడు పురుషల (ప్రథమ పురుష, మధ్యమ పురుష మరియు ఉత్తమ పురుష ) కనుగుణముగా ఉంటుంది. వేరేవాళ్ళకైతే ప్రథమ పురుష, నీవు అని ప్రయోగించే చోట మధ్యమ పురుష, స్వయము కోసము ఉత్తమ పురుషని ప్రయోగిస్తాము. ఈ పైనియమములను దృష్టిలో పెట్టుకొని కొన్ని ధాతువుల పదబంధాలు ఉదాహరణరూపములో దిగువన ఇవ్వడమయినది.

1. రామః గచ్ఛతి, 1. రామః పశ్యతి , 1.రామః పఠతి, 1.రామః వదతి.
2. త్వం గచ్ఛసి, 2. త్వం పశ్యసి, 2.త్వం పఠసి, 2.త్వం వదశి
3. అహం గచ్ఛామి, 3. అహం పష్యామి, 3.అహం పఠామి, 3.అహం వదామి

**అన్ని విభక్తులలో కొన్ని ఉదాహరణలు :**

1. రామః గచ్ఛతి (రాముడు వెళుతున్నాడు). రామః (ప్రథమ- కర్త)
2. రామః గ్రామం గచ్ఛతి ( రాముడు గ్రామము వెళుతున్నాడు). - గ్రామం (ద్వితీయ- కర్మ)
3. రామః కలమేన లిఖతి (రాముడు కలముతో వ్రాస్తున్నాడు). - కలమేన (తృతీయ-కరణ)
4. రామః కృష్ణాయ ఫలం దదాతి (రాముడు కృష్ణుని కోసము ఫలము ఇస్తున్నాడు). - కృష్ణాయ (చతుర్థి- సమ్ప్రదాన)
5. రామః గ్రామాత్ ఆగచ్ఛతి (రాముడు గ్రామము నుండి వస్తున్నాడు). - గ్రామాత్ (పంచమి-అపాదాన)
6. రామస్య పుత్రః కుశః (రాముడి పుత్రుడు కుశుడు). - రామస్య (షష్ఠీ- సంబంధ) (సంబంధము కారకములలో ఉండదు)
7. రామః విద్యాలయే పఠతి (రాముడు విద్యాలయములో చదువుతున్నాడు). - విద్యాలయే (సప్తమి – అధికరణము)

|| ఇతి ||

*గీతా పరివార్ సాహిత్యాన్ని ఇతర స్థానములో ఉపయోగించగోరితే పూర్వానుమతి తప్పనిసరి.*
*అందుకొరకు consent@learngeeta.com ద్వారా మాకు రాయండి*